యుద్ధానంతరం అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు

యుద్ధం ముగిసినతరువాత అంతర్జాతీయ ఆర్థిక విధానం యెలా వుంటుంది? ఈ ప్రశ్నకు సమాధానం కనుక్కోటానికి భారతవాణిజ్య సంఘముల వారు తీవ్రంగా ఆలోచించుతూ వున్నారు. అప్పుడే బ్రిటన్, అమెరికా దేశాలు కొన్ని సూచనల్ను ప్రకటించినవి. వాటిని పరిశీలించితే భారతదేశం మాత్రి 'బలహీన' దేశాలకు ముక్తిమోక్షం ఉంటుందని ఆశించడానికి ఏమీ ఆస్కారం కనిపించడంలేదు. అంతేగాదు రాజకీయ బానిసత్వం తొలగిపోయినా గాని ఆర్థిక బానిసత్వం అంతరించదని, అమెరికా, బ్రిటనులు ప్రకటించిన ఆర్థిక ప్రణాళికను గమనించితే స్పష్టంగా తెలుస్తూవుంది. అయితే ఈ సందర్భములో మనం ఒక ఏషియాను విస్మరించటానికి వీల్లేదు. యుద్ధంవలన వివిధ దేశాల ఆర్థిక స్థితిగతులు ఎంత దారుణంగా దెబ్బతింటయో, ఎలా తారుమారు అవుతయో అంచనా వేసుకోకుండానే బ్రిటన్, అమెరికాలలోని ఆర్థికశాస్త్రవేత్తలు తమప్రణాళికను తయారుచేసినారు. యుద్ధానికి పూర్వం వుంటూవుండిన స్వేచ్ఛావాణిజ్యవిధానము యుద్ధం ముగిసిన తరువాతకూడా వుండిపోతుం దనుకోవడం వట్టి భ్రమ. యుద్ధంవల్ల, ఇంతవరకూ వెనకబడి ఉండిన దేశాలు, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందినవి. స్వాతంత్ర్యయా, ప్రజాస్వామ్యయా అన్ని దేశాలకు సమానంగానే సుముకూడితే ఆయా దేశాల ప్రజలు తమ శ్రమాన్ని, అభివృద్ధిని, లాభాన్ని అంతర్జాతీయవాణిజ్యం పేరిట వదులుకోరు. క్రిందటియుద్ధం ముగిసింది మొదలూ, ప్రతిదేశమూ, ఆర్థిక స్వయంసంపన్నత్వం కొరకు కృషిచేస్తూవచ్చినది. పనుకటిలాగా ఒక దేశం మరొక దేశంమీద ఆధారపడిఉండడం తగ్గిపోయింది. ఈయుద్ధం ముగిసింతరువాత అది పూర్తిగా తగ్గిపోయినా ఆశ్చర్యం లేదు.

జాతీయ దృక్పథంతో జరగాలి

వీటన్నింటివల్లా స్పష్టమయ్యే విషయం ఒక్కటే. బ్రిటిష్, అమెరికన్ ఆర్థికశాస్త్రజ్ఞులు తెలిపేసూత్రాలే యుద్ధానంతరపు అంతర్జాతీయ ఆర్థికవిధానాన్ని నిర్ణయింపజాలవు ఈసందర్భంలో కొన్ని ప్రధాన విషయాలను మనం గమనించవలసివుంది. ప్రతిదేశపు ఉత్పత్తిశక్తి ఎక్కువయింది. ఈ యుద్ధంవల్ల ప్రతిదేశపు ఆర్థికవ్యవస్థా తారుమారైంది. కనుక ఆయాదేశాల ఆర్థికస్థితి తిరిగి మూలస్థితికి రావాలీ అంటే, ఆర్థికపునర్నిర్మాణం కేవలం జాతీయదృక్పథంతో జరగాలి. పైగా ఇకమీదట ప్రభుత్వాలు వెనకటిమాదిరిగా ప్రజావసరాలను గమనించక, కొన్నివర్గముల శ్రేయస్సునే కోరి, వ్యవహారాలను జరపటానికి వీలులేదు ప్రజల అవసరాలకు, వారికి సంబంధించిన ఆర్థికసమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి ఈదృక్పథంతో ప్రభుత్వాలు తమ ఆర్థిక, వాణిజ్యవిధానాలను నిర్ణయించటం జరిగితే పారిశ్రామిక సరుకులూ, ముడిపదార్థాలూ, ఇతర దేశాలకు హెచ్చుగా ఎగుమతి కాకుండా చూడవలసి ఉంటుంది. అందువల్ల పైతరగతి ప్రజలకు నష్టం కలుగుతుంది. ప్రజల లాభాలను, అవసరాలనూ గమనించి ప్రవర్తిస్తూయా, లేక పైతరగతులవారిని సంతృప్తి పరచటానికి ప్రయత్నిస్తూయా అన్నదె సమస్య. ఈ విషయంలో ఇప్పుడే ఏమీ ఖచ్చితంగా చెప్పలేము. ఒకటిమాత్రం గట్టిగా చెప్పవచ్చును. ఏదేశంకూడా తన జాతీయావసరాలను వెనక్కునెట్టి, కేవలం అంతర్జాతీయ వాడుంబడికలకు కట్టుబడి వుండదు.

అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల ఆధారం

యుద్ధం ముగియగానే తిరిగి ప్రపంచం అంతా వకటే అని, ఆర్థికవ్యవహారాలకు సంబంధించినంతవరకూ రాజకీయ సరిహద్దులు అభ్యంతరాలు కాకూడదనీ అంటారు. ఇంగు నుగురించి పెద్దపెద్ద ఉపన్యాసాలు చేస్తారు. వాణిజ్యంలో ఎక్కువస్వేచ్ఛను ఇచ్చి, అంతర్జాతీయ ధనం వ్యవహారాల్లో ఇంకా కొంచెం న్యాయంగా ప్రవర్తించి ప్రపంచ ఆర్థిక విధానం ఇప్పటికంటే ఎక్కువ న్యాయబద్ధంగానూ, సక్రమంగానూ వుండేలాగా చేయవలసిందని బ్రిటన్, అమెరికాలకోరబడవచ్చును. అన్నిదేశాలమధ్యా సరియైన ఆర్థిక వ్యాపారసంబంధములు యేర్పడటమే నూతన ప్రపంచార్థికవిధానము నేర్పరచేవారి అభిప్రాయం అయితే, ఈసమస్య రెండువిషయాలకిందకు తేలుతుంది. ఒకటి ఆర్థికసంబంధములు, రెండు వ్యాపారసంబంధములు. ఆర్థికసంబంధాలు సంక్లిష్టకరంగా వుండాలంటే, వ్యాపారసంబంధాలు సరిగ్గా వుండాలి. ఇందుకు వివిధదేశాల వుత్పత్తికి బాగా అభివృద్ధి చెందిఉండాలి. క్రిందటి శతాబ్దంలో ఉన్నట్లు పారిశ్రామికతారతమ్యాలుండరాదు. ఇతరవారూ, బ్రిటన్, అమెరికాలు, గాలించిన సూచనలను పరిశీలించితే ఆఖరివరకు అంతర్జాతీయ వాణిజ్యసంబంధాల మీద ఆధారపడి వుంటున్నవని స్పష్టంగా తేలుతుంది.

బ్రిటన్, అమెరికాల మధ్య వ్యాపార విషయంలో రాజీ కుదురుతుం దని ఆశించలేము. ఆర్థికంగా ఆ రెండుదేశాలస్థానాలకు చాలా తేడా వుంది. బ్రిటన్ హెచ్చుగా విదేశవాణిజ్యంమీద ఆధారపడివుండాల్సి వుంది. విదేశాలలోని విక్రయశాలలను రక్షించుకోవలసిన బాధ్యత వుంది. అమెరికావిషయంలో అలాగాదు. దేశీయపరిశ్రమలను రక్షించుకోవాలి. ఇతరదేశాల సరుకులు పోటీకి రాకుండా చూచుకోవాలి అమెరికా. ఈయుద్ధం పూర్తి అయ్యేలోపున ఈస్థితిలో ఏమీ మార్పు జరుగదు. 1914 యుద్ధం ముగిసింతరువాత బ్రిటన్ ను ఎదుర్కొన్న సమస్యలే, తిరిగి నేడు ఆ దేశాన్ని ఎదుర్కుంటయ్.

స్వేచ్ఛావాణిజ్యం

కాని అమెరికా స్వేచ్ఛావాణిజ్యం అంటూ అనేకసూత్రాలను ప్రకటించింది. అమెరికా వాటికి కట్టుబడివుండక తప్పదు కనుక యుద్ధం ముగిసింతరువాత, బ్రిటన్ అమెరికాలు కలిసి స్వేచ్ఛావాణిజ్యం గురించి ఒక సంయుక్తప్రణాళికను తయారు చేయవచ్చును. వాణిజ్యసంబంధాల్లో అన్నిదేశాలకూ సంపూర్ణస్వాతంత్ర్యం ఉండాలని, పిలిమతేము.

ముందు అంతర్జాతీయ ఆర్థికవిషయాలను గురించి ఆలోచిద్దాం. ఆర్థిక విధానంలో ముఖ్యంగా గమనింపబడే విషయాలు మూడు వున్నాయి. పోటీలుపడి, వివిధదేశాల వాణిజ్యపు విలువ తగ్గిపోకుండా చేయడం, మారకపుకంట్రోలునుండి రక్షణకలుగుటకుగాను, అంతర్జాతీయ బాంకునుంచి అప్పులివ్వడం, అంతర్జాతీయమారకమునకు అభ్యంతరాలు కలగకండా, మూలధనాలు తరచు మారకుండా చూడడం. ఈవిధానంవల్ల ఇతర దేశాలు స్వేచ్ఛావాణిజ్యసూత్రాన్ని అంగీకరించకతప్పదు. పెద్దపెద్ద అంతర్జాతీయ అప్పుల నివ్వటం, బంగారు వెల్లింపుల్లో ఎక్కువ వసతులను కలిగించడం... వీటన్నింటివల్లా అన్నిదేశాలు, సుంకముల విధించడంలో ఎక్కువ అభ్యంతరాలను కలగనివ్వవు. అయితే ఈ విషయంలో ఆయాదేశాల కార్మికులక్షేమం ఎక్కువ ప్రాధాన్యం వహిస్తుంది. దాన్నిబట్టే ప్రభుత్వాలూ తమనిర్ణయాలు చేయాలి. కనుక బ్రిటన్ అమెరికాలు చెప్పినట్లల్లా ఇతర దేశాలు అంగీకరిస్తాయనుకోవడం భ్రమ. ఇదంతా చివరకు ఆయాప్రభుత్వాలు ముందు తమ దేశీయావసరాలను గమనించిగాని, ఇలాంటి ఒడంబడికలకు అంగీకరింపజాలవు.

[ఇండియన్ ఫినాన్స్]

ఆసుపత్రి

మూలం : ఒక రష్యన్‌కథ

ఏమీ దాపరికంలేకుండా, చెప్పాలంటే - ఎంతెజబ్బొచ్చినా, ఆఖరికి ప్రాణంగూడ కొచ్చినా సరే, ఇంట్లోనే వుండాలనిపిస్తుంది. ఆసుపత్రులు, అందంగా వుంటాయ్ గాలీ వెల్తురూ బాగావుంటయ్. అంతా వీనంగా వుంటుంది. ఇందులో ఏదీ కొదవ్వ. పైపెచ్చు ఆసుపత్రిలో ఇచ్చే ఆహారంలో బలం ఇచ్చే పదార్థం, వైటమిన్లు జాస్తీగా వుంటయ్ ఎన్నైనా వుండనీ, గడ్డిఅయినా తిని, ఇంటిదగ్గరుండడమే మేలనిపిస్తుంది నా మటుకు నాకు.

టయిఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నా. చికిత్సకోసం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పాపం! మావాళ్లంతా ఆసుపత్రిలో అయితే నారోగం తొందరగా కుదురుతుందని ఆశపడ్డారు.

నన్ను చేర్పించిన ఆసుపత్రి అదోరకంగా వుంది. అందులో ఎన్నో నాకుఇష్టంగానివి ఉన్నయ్. అయినా జబ్బుగావున్నా నేమో నాయిష్టప్రకారం జరగటానికి వీలులేకపోయింది. ఆసుపత్రికి చేరాం. పుస్తకంలో నా పేరూ, ఇతర వివరాలు రాసుకుంటున్నాడు గుమాస్తా. తలెత్తి ఎదురుగావున్న గోడవంక చూచాను. దెయ్యం అంతేసి అక్షరాల్తో "సాయంకాలం మూడునాలుగుగంటల మధ్య శవాలనుబట్వాడ-చేస్తాం" అని వుంది.

ఇతరరోగులు ఏఅనుకున్నారో నాకైతే తెలీదు; కానీ నాకుమాత్రం వణుకుపుట్టుకొచ్చింది. కాళ్లమీద ఊగుతూ వున్నట్టనిపించింది; అవి చచ్చుపుకూవుంటే. అయినా మీమటుకు మీ రాలోచించండి. నాకా, పుష్టం చాలా ఎక్కువగావుంది. ఇప్పుడో ఇంకోక్షణానికో అన్నస్థితిలో నేను ఆసుపత్రికివచ్చాను గదా! ఆస్థితిలో ఆరోటీసు చదివితే మరి యేలా వుంటుంది చెప్పండి.

ఆగలేక వెంటనే నా పేరు రాసుకుంటూవున్న గుమాస్తాతో "అంతఅసహ్యాన్ని కల్గించే అలాంటి నోటీసుల్ని ఎందుకంతా పెద్దగా రాసి తగిలిస్తారు? రోగులకు అలాంటి ప్రకటనల్ని చదవటానికి మనస్సుపోదే" అని అడిగేశాను.

నా ప్రసంగం అతనికి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆశ్చర్యపడి ఊరుకున్నాడా? ఎచ్చే,-ఆసుపత్రుల్లో ఉండేవాళ్లకు వూరుకు చేస్వభావం లేనేలేదు. పక్కనున్నాయన్తో, నేను చిటికేట్లో "అతనిమొఖం చూడు: వట్టి రోగిష్టివారినాడు : పట్టుమని పదినిమిషాలపాటు నిలబడనైనా లేడు: వదిలేఊపిరి ఆవిరిలాగా వుంది: అయినా, కనిపించిం దాన్నల్లా విమర్శించుతూ వున్నాడు." కొంచెం ఆగి, ఊపిరిపీల్చుకొని నాకేసి చూస్తూ "నీఆరోగ్యం బాగుపడి తరువాత,- ఆవిషయంలో నాలాసందేహం వుందిలే—, నీయిష్టంవచ్చినట్టల్లా విమర్శింతువుగాని. ఈలోపలమాత్రం అలాంటిపని చేయకూడు. కొరుకూడదు—నే చేసేది చేసేదే అంటావూ..ఆరోటీసులో వ్రాసినట్టే నిన్ను ఈవాళ్లమధ్యాన్న మే నూరు నాలుగూ మధ్య మీవాళ్లకు బట్వాడా చేసివేస్తాం. అప్పుడు నీతిక్కబాగా కుదుర్తుంది"

అసలే వళ్లు జ్వరంతో కాలిపోతూవుందేమో, వళ్లంతమండినట్టయింది, కోపంతో. విరుచుకుపడదామా వాడిమీద అనిపించింది. కానీ నాస్థితి ఏమీబాగులేదు. నిజంగానే నిలబడలేనిస్థితిలో వున్నా—102 డిగ్రీల జ్వరమాయెను. ఇకవాడితో వాదనెందుకులే అని ముడుచుకున్నా. అయినా, చింతచచ్చినా పులుసు చావనిజాతి మంది. పౌరుషం, బలహీనంలో మరీ ఎక్కువవుతుంది! ఆగలేక ఇలా అనేశాను. "జబ్బు నిమ్మళించిందాకా అను. తరువాత నీసంగతి తేలుస్తా. ఈనాటి నీఅవిధేయతకు ఆ నాడు సమాధానం చెప్పకోవలసివస్తుంది. నీమంచి ఆలాంటిమాటల్ని రోగులు వింటం ఏమైనా సబబుగా వుంటుందా? వాళ్లకి బతుకుతాంలే అనే ఆశ ఏమైనా వుంటుందా? వారికి హృదయదౌర్బల్యం ఏర్పడదూ?" అన్నాను.

వింటూవున్నాడే గాని, వాడికి శివమెత్తినట్టుంది. తీక్షణంగా-వళ్లు చిల్లులు చేస్తాడా అనేంత తీక్షణంగా-చూచాడు. పాపం ఎంచేతకో నోరువిప్పలేదు. ఇంతలోనే నర్సు వచ్చింది. ఎక్కడ్నుంచి వూడిపడిందో తెలీదు! రాబటయేమిటీ, చెయ్యి పట్టుకు లాగటం యేమిటి. అంతా కొక్కనిమిషంలో జరిగింది. స్నానాలుచేసే 'స్టేషన్'కు నడవమంది. రైల్వేఇంజన్లా? వాటరింగ్ స్టేషన్‌కు పోవడానికి. ఆమాట నాకెందుకో యెబ్బెట్టుగానూ, చిరాగ్గానూ వుంది. మనస్సులో మాట దాగదు మనకి. వెంటనే నర్సుతో అన్నా. "స్నానాలనది" అంటే బాగుండదూ. నేనేం జంతువునా స్టేషన్‌కు పోయి కడిగించుకోటానికి?"

ఆఖరికి నర్సుకూడా కోపం వచ్చింది. "భలేకోగిలే నువ్వు. ఇలాంటి చిన్నచిన్న భేదాల్నికూడ పట్టుకుంటావే! ఇలాంటి రోగులు మాఆసుపత్రికి ఇంతవరకూ రాలేదు. అదృష్టవంతులం. ఈ చేష్టలన్నీ చూస్తూంటే వళ్లు బాగు చేయించుకొని బయటపడగలవనే ఆశ నాకు లేదు. ప్రతిదాంటోనూ వేలుపెడతానంటావేమిటీ? అవసరం అయిందీ లేదు; అవసరం కాందీలేదు నీకు"

ఈలోపున నన్ను స్నానాలగద్దాకలాక్కొచ్చింది. ఇక బట్టలూ వదీయమంది. ముందు చొక్కా బలీనూ వూడదీసినాను, ఈ పాపిష్టికళ్లు మంచిచొక్కా. ఎదురుగా వున్నవాటి నన్నింటినీ చూస్తామంటయ్! స్నానాలుచేసే తొట్టిలో ఓముసిల్దీవున్నట్టు కనిపించింది. ఆడది, ముసల్దే అయినా, నాకు కొంచెం సిగ్గేసింది. నర్సుమీద కోపమూ వచ్చింది.

"ఆడాళ్లగదిలో కెందుకు తీసుకొచ్చావ్ నన్ను? నీకేమన్నా మతిపోయిందా యేంటిటి?" అంటే, "ఫరవాలేదులే. దానికి వళ్లు తెలియనంత జ్వరంతో బాధపడుతూవుంది. అయినా నువ్వు బట్టవిప్పుతూవుంటే అదేమీ అనుకోదులే. కానీ... ఈలోపునా ఆరోగినిదించి తొట్టిలోకడిగి మళ్లీ నీళ్లతోనింపుతాం" అంది నర్సు.

"ఆవిడ యేమీ అనుకోకపోవచ్చు. నాకు అభ్యంతరంవుంది. నేనేమన్నా అనుకుంటాను. పైగా నేను స్నానం చెయ్యాల్సిన తొట్లో ఇంకోరు మునగడం తేలడం నాకేమీ ఇష్టంలేదు. తెలుసా?"

ఇంతలోకే వో డాక్టర్ వచ్చాడు. "ఏమిటీ సణుగుడూ, నసా...ఇదిష్టంలేదు. అది ఇష్టంలేదు అంటూ గొణుగుడూ... అబ్బా ఇంతకాలంగా యిక్కడ వుంటున్నా గదా, ఇట్టాంటిరోగిని వొక్కణ్ణీ చూడ్లేదు.

"చావటానికి సిద్ధంగా కాటికి కాళ్లుజాపుకు కూర్చుంది పాపం ఆముసిల్ది. అది అక్కడుండడం తనకు బాగుండ్లేదంటాడు. ఇదిగో ఇటు చూడు. ఇలాంటి పిచ్చి వేషాలు వేయకు. నిన్ను చూసి ఆవిడ ఇంకా ఎక్కువ కాలం బతుకుతుం దనుకుంటా వేమో? అలాంటి దేం జరగదులే. మా ఆసుపత్రికి వచ్చేవాళ్లందరూ బొత్తిగా వళ్లు తెలియని స్థితిలో అయినావస్తే బాగుండ్దు, ఈక్రాసుపరీక్షలైనా తెప్పుతలయ్" అంటూ నిట్టూర్చాడు.

ఆవూరులో ఇంకేమైనా అన్నేమో, ఇంతలోనే ఆ తొట్లో వున్న ముల్ది, "కవ్వు" మంది. "నన్ను దింపండి. లేదా అనూంతం కిందకి దూకుతా" అనేసరికి నన్ను వదలి, నర్సూ, డాక్టరూ మెల్లిగా దాన్ని దించి, గుడ్డలు తొడిగి పంపించి నన్ను దింపించి స్నానం చేయించారు.

స్నానం పూర్తి అయింది కట్టుకోడానికి ఆసుపత్రి గుడ్డలు తెచ్చారు. వాట్ని గురించి యేం చెప్పను? అ చేతి మందంలో వున్నాయి. అలాగే తొడుక్కుందా మంటే, చాలీచాలనట్టున్నయ్. అట్టాగే తొడిగినాను. నా కిచ్చినవి ఇంకా నయంగానూ? అసలు ఆసుపత్రిలో వొక తమాషా వుంది, నీరెప్పుడన్నా గమనించారో లేదో గాని. లావుపాటివాళ్లకి చిన్నగుడ్డలు, సన్నపాటి వాళ్లకి వదులుగా వుండేవి ఇస్తూవుంటారు. ఇలా ఎందుకు జరుగుతూవుందని ఆసుపత్రి అధికారులుగానీ, చికిత్స పొందటానికి వచ్చిన రోగులుగానీ అడిగినట్టే లేదు

ఇంతకూ మనవృష్టంబాగుంది. మనకు కాస్త కుడీయెడంగా సరిపోయే గుడ్డలే ఇచ్చారు. నాచొక్కాకి ఆసుపత్రిగుర్తు కప్పుకింద వుంది. మగతావాళ్లందరికీ వీపుల మీదా, రొమ్ములమీద జెయిల్లో వైదీల కున్నట్లు ఉన్నయ్. అలాంటి చొక్కాలు వేసుకోవడం, మన గౌరవానికీ, ప్రతిష్ఠకీ, భంగంలా కన్పించింది నాకు. కనిపించటం యేమిటీ? నిజంకూడా అంతే

నా పెంపరేచర్ విపరీతంగా హెచ్చిపోతూ వుంది. అంచేత ఇలాంటి వాటన్నింటినిగురించీ, ఆలోచించడం వాళ్లతో వాదించడం విరమించుకున్నాను. లేకపోతే నా—

నాకో చిన్నవార్డు చూపించారు. అందులో అప్పటికే ముప్ఫయిమంది రోగులున్నారు. అందరూ అన్నిరోగాలతో బాధపడుతూవున్నారు. అందులో కొంతమంది చాలా ప్రమాదస్థితిలో వున్నారు. మరికొందరు ఆరోగ్యాన్ని పొందుతూవున్నారు. వీళ్లపని మహాహుషార్ గావుంది. తలలేయడం, ఓరూలచేరి పేకాడ్డం, ఇతరరోగుల్ని హేళనచేయడం, ఇది వారిపల్ల నిత్యకృత్యం.

ఐదంతా నాకు మహాచిరాగ్గా వుంది. నర్సును పిల్చి "నన్నేమన్నా పిచ్చాసుపత్రికి తీసుకు వచ్చావా? అన లీగార్డులో వున్నవాళ్లంతాపిచ్చాసుపత్రి సరుగ్గా కనిపిస్తున్నారు, ఇంతకు ముందు చాలా ఆసుపత్రుల్ని మాచాసుగాని, ఇలాంటి ఆసుపత్రి అందులో వొక్కటీలేదు" అన్నాను.

"బహుశా తమరికో ప్రత్యేకవార్డూ, అక్కడ తమమీద వొక్క ఈగన్నా వాలకుండా చూస్తూ, కొస్తూ, వుండడానికో మనిషీ ఇన్నీ కావలల్లేవుందిగదూ?" అంది వెక్కిరింతగా.

ఈదఫా నిజంగానే కోపంవచ్చింది నాకు. వెంటనే పెద్దడాక్టర్ కోపరం కేకలువేశాను. గొంతెత్తి అరిచాను. మళ్లీ ఆచిన్నడాక్టరే ప్రత్యక్షమయ్యేసు చాలా బలహీనంగా వున్నా నేమో, వాడ్ని చూడంగానే వళ్లు తెల్పకుండా పడిపోయాను. మూర్ఛిల్లాను.

మరి మూడురోజుల్దాకా మనకు యేమీ తెలీలేదు. తరవాత నర్సువచ్చి చాలా ఆప్యాయంగా పలకరించి "నీ వింతకు ముందు భేలేజీవితాన్నిగడిపివుండాలి. ఎన్ని పరీక్షల్లోనో నెగ్గావు. ఎన్నిదెబ్బల్నో తట్టుకున్నావు. వోరోజునపొరపాట్న నీమంచాన్ని కిటికీకిపక్కగా కూడా వుంచాం. తలుపు వెయ్యటం మర్చిపోయాం. అయినా నీవు ఆరోగ్యాన్ని పొందుతూనే వున్నావు. నువ్వు బతుకుతావని నాబుటుకు నేను కల్లోకూడా అనుకోలేదు. అయితే ఇంకొక్కపరీక్షవుంది. అందులోనూ నెగ్గావో ఇక నీకు చలం లేదన్నమాటే! ఈపక్కనున్నవాళ్లకోగాలు ఏమున్నా అంటుకోకుండామాత్రం వుండాలి. ఈ ఆసుపత్రిలో అలాంటిది జరక్కుండా వుండం బహు అరుగు" అంది.

"ఇక్కడ ఏయేరకాల రోగులున్నారేం? అందులో యెలాంటి అంటువ్యాధుల్ని గురించి జాగ్రత్తగా వుండాలి?"

"ఈ జబ్బు వుందీ ఈజబ్బు లేదూ అనడానికి వీల్లేదు. ప్రపంచంలో ఎన్నిరోగాలున్నాయో అన్నిరోగాలవాళ్లూ ఇక్కడ వున్నారు."

నర్సు ఈమాట నేపరికి మనప్రాణాలు జాపుజ దప్పివయ్యాంలే నమ్మండి నాకు భేలే భయ మేసింది. ఐనా ఇంకా కొద్దిరోజుల్లోనే ఆసుపత్రినుంచి పోతానుగదా అని మళ్లా సమాధానపర్చుకున్నాను. కాని మన అదృష్టం కుళ్లినట్టు లేదు. ఇంతలోకే కోరింతదగ్గు లంకించుకుంది. మళ్లాజ్వరం...

నర్సు వచ్చింది. "ఆపక్కగది పిల్లలవార్డు. బహుశా ఏపిల్లో తినేసినపల్లెంలో నుంచి, అజాగ్రత్తగా నువ్వు తినుటావు అంకుకని అది నీకు పట్టుసుంది" అంది.

మంది ఉక్కుశరీరంగనక, ఈ కోరింతదగ్గు మన్లేం చేయలేకపోయింది. ఇక ఒకటి రెండురోజుల్లో డిస్‌చార్జి చేసేస్తారు. మళ్లా మొదటికి వచ్చింది మనస్థితి. వళ్లంతా బొబ్బలు పొక్కినయ్. డాక్టర్ వచ్చి కోప్పడ్డాడు. "అనవసరంగా కంగారుపడక. ధైర్యంగా వుండు. అంతాతగ్గిపోతుంది" అన్నాడు.

నన్నువదిలిపెట్టేస్తే యేబాధా లేకపోను. కాని వాళ్లోపలొన వదిలేట్టు లేదు. ప్రతిరోజూ ఏదోవో కారణం చెప్పుతారు.

వోరోజు చిన్నడాక్టర్ వచ్చి ఇలా అన్నాడు. నువ్వు రోగం కుదురితరువాత ఎనిమిదిరోజులకంటే యెక్కువ లేవుగదా, ఎందు కింత హడావిడీ చేస్తావ్? జబ్బంతా పూర్తిగా నయమయ్యాక ఓనెలరోజుల్దాకా కూడా డిస్‌చార్జి గానిరోసు లెంతెముందు నాన్నారో ఈఆసుపత్రిలో నీకేమన్నా తెలుసా? వాళ్లు నీమాటికి కంయికుంయిమంటున్నారా చూడు?"

చివరికి నన్ను డిస్‌ఛార్జిచేశారు. ఓగండం గడిచినట్టయింది. ఇంటికి వచ్చాను.

మా ఆవిడ నన్ను చూడంగానే అడిగిన ప్రశ్నేమిటో అంగులోవుంది మీ రూహించగలరూ?

ఏమండోయ్ వోవారంరోజుల క్రితం ఆసుపత్రినుంచి నాకోవుత్తరం వచ్చింది. మధ్యాహ్నం నాలుగుగంటల కొచ్చి మీశరీరాన్ని మీరు తీసుకుపోవాల్సిందీ అని అంగులో వుంది. అయ్యో, అయ్యో, ఇంకేముంది పరలోకగతుడవైనా గనుకున్నాం."

పాపం మా ఆవిడ కంగారుపడుతూ ఆసుపత్రికి వెళ్లిందట. ఇంతాచెల్లి తేలేకక్కడివారు, క్షమాపణ కోరుకున్నారట, అంతా పొరపాటున జరిగిందనీ, ఏపీ అనుకోవద్దనీ నేను ఆరోగ్యంగానే వున్నాననీ, చెప్పపంపేశారట! అసలు చచ్చింది యెవరో! ఎంచేతనో అచచ్చిపోయింది నేనే అనుకున్నారట. అప్పటికి నా ఆరోగ్యం బాగావుందికూడా.

ఈమాట నేపరికి నాకుశివమెత్తినట్లయింది. ఆసుపత్రిగేటుదాకా పరుగెత్తి పోట్టాడదామనుకున్నా గట్టిగా దెబ్బలాడదామనుకున్నా, ఇన్నాళ్లూ ఆసుపత్రిలో జరిగినసంగతులన్నీ వోసారి అట్టా కళ్లకు కట్టినట్టున్నయ్. దాంతో ఆప్రయత్నాన్ని మానుకున్నాను.

రోగంరానీ, నొప్పిరానీ, ఆసుపత్రికి పోవటమే మానేశాను. ఆతరవాత ఎంత జబ్బొచ్చినా ఇంటిదగ్గరే వుండి ఏదో చికిత్స పొందుతూ వున్నాను. ప్రాణం హాయిగా వుందిసుమా!

ఆంధ్రసర్వస్వము

(2-వ పేజీ తరువాయి)

ఆదిమనివాసులనుగురించి వ్రాసిన వ్యాసము చరిత్రాధ్యాయమును రెండవభాగముగా వచ్చిన బౌసుండెడిసి. ఆంధ్రులచరిత్రను గురించి మనకు వ్రాతకు కావలసినసామగ్రియుండుటచే నీప్రకరణము సరిగానే కుదిరినది. మనచరిత్ర రచనా ప్రారంభమును గురించి వ్రాసినారు. ఈ చారిత్రకదృష్టి మనకే కాగు లోకమునకే ఎట్లు వచ్చినది, ఎప్పుడువచ్చి ఈశాస్త్రపరిణామ మేమి? మన పూర్వులు చరిత్ర లేల వ్రాయలేదు? అను నిట్టి విషయములు ఆంధ్రు లేల తెలిసికొనరాదు?

రాష్ట్రేతరఖండాంతరాంధ్రుల కొక యధ్యాయమును దెన్నపురి యాంధ్రుల కొకటియు నిచ్చివేసిరి. వారిచిత్రపటములతో పుటలను నింపిరి. వీరందఱును ఎంతయో గౌరవమున కర్హులేగాని, కాగితములు కరవై యుండఁగా వ్రాయవలసిన మంచి విషయము దెన్నియో యుండఁగా వీనిచే పుటలను నింపుటయేల?

వైద్యమును గురించిన ప్రకరణము మన వైద్యుల నామధేయములతోను, వైద్యశాలల చరిత్రతోను నిండియున్నదేగాని, అక్షరమైనను వైద్యశాస్త్రమును గురించి తెలుపుట లేదు. ఎవరైన నీయాయుర్వేదశాస్త్రము నెఱిఁగినవారిచే నొక వ్యాసము వ్రాయించి యుండవచ్చును. ఒకమంచు పేరు లేదు మూలిక పేరు లేదు, వాడీదానమును గురించి లేనేలేదు.

ఆరోగ్యము ఆటలుపాటలు నేఁడు ఉన్నంత చక్కఁగా పూర్వకాలమున లేదా దేమి? నేటి యాంధ్రుల యాటపాటలను ఆరోగ్యాదికములను చెప్పి వారిపటములతో పుటలను నింపుటకన్న, ఆరోగ్యవిధానము, వీనిం గూర్చి ప్రాచీనులు, మనవారె ఏమి చెప్పియున్నారు, ప్రత్యేక నేమి గ్రంథములు గలవు, సందర్భవశమున నేమి చెప్పియున్నారు ఈసంగతులు చెప్పరాదా? కృష్ణదేవరాయలవారి యాటలు, శేకీర్వ్యాయామము, గుల్లపుస్వారులు, అల్లయ, దొడ్డారెడ్డి 'ఇరువైనాలను మార్ల మీర' 'పారిదాటించిన' విషయములను ఆంధ్రులు స్మరింపరాదా? నాటిమల్లుపోటీలు కోడిపందెములు, పొట్టేళ్ల జగడములు, పులిజేటలు వీనినంతయు ఏల మనము మఱచిపోవలయును.

ఏడవభాగము పూర్తిగా తెఱఁగు భావకే అర్పితము. ఆంధ్రవాఙ్మయ చరిత్రమును నన్నయ యుగములో పాల్కురికి సోమనాథుని వేసినారు. ఈతఁడు పదునాలవ శతాబ్దమువాడు. నన్నయ యుగమునకెట్లుచేరును? శైవకవులదొక ప్రత్యేక తరగతి. ఆఁగుసిక యుగమును గురించి వ్రాసిన భాగము సరిగా లేదు. క్రొత్తమార్గములను చూపినవారు పలువురు. వచనవాఙ్మయ భావకవిత్వ వాఙ్మయములు ఒకరు మార్గను చూపి వచ్చినవి కావు. ఈ కాలమున ఆంగ్లవిద్య మనకబ్బినందువలనను పత్రికల విస్తారముగా బయలుదేరినందువలనను క్రొత్తమార్గములలో గ్రంథములు వ్రాయవలయునను నాశ అందరకును నుదయించినదే. నవలకు మనకు ఆంగ్లనవలలు మార్గము చూపినవి; వీరేశలింగము పంతులవారు ఆంగ్లనవల ననుసరించినారు. తర్వాతి నవలా రచయితలును ఆంగ్ల నవలా పద్ధతుల ననుకరించిరే గాని, పంతులవారిని కాదు. విమర్శకవాఙ్మయము నంతే. జీవిత చరిత్రాదులను రచించినవారు ఆంగ్లము నుండియే నేర్చుకొనిరి. వ్యాసరచనాపద్ధతులను నాటకములను కూడ నంతే! ఆకాలమున (నాగునికయుగ ప్రారంభ కాలమున) లెక్క లేని పండితులును విద్యావంతులును ఇంగ్లీషునుండియూ సంస్కృతమునుండియూ అనువాదములకు ప్రారంభించి నవలలను నాటకములను విమర్శలను, కవిజీవితములను వ్రాయ మొదలిడిరి. వీరేశలింగము పంతులవారికి సమకాలికులై శ్రీ గురుజాడ శ్రీ రామమూర్తి పంతులవారు కవిజీవితములను వ్రాసిరి. శ్రీ పూండ్ల రామకృష్ణయ్యగారు అముద్రిత గ్రంథచింతామణి యంగు శాస్త్రీయమైన విమర్శనలను చేసిరి. కథలను వ్రాయుటకు 1880 ప్రాంత్యమునసే వేదము వెంకటరాయశాస్త్రులవారు ప్రారంభించి, జనవినోదినిలో పెక్కులు వ్రాయుటయేగాక కథాసరిత్సాగరము నువదించిరి. వీరేశలింగముగారి సమకాలికులైన వావిలాల వారు దేవశాస్త్రి, పరవస్తువారు సంస్కృతనాటకములను వారికన్న ముందే ఆంధ్రీకరించి ప్రకటించిరి. 1891 సం.వరకు వచ్చిన యాంధ్రీకరణములలో పాత్రోచితభాష లేదు. దాని మొదట ప్రవేశింపించి, తర్వాత పండితులతో పోరాడి అమతము శాస్త్రీయమని సిద్ధాంతముచేసినవారు వేదము వేంకటరాయశాస్త్రులవారు, మార్గదర్శకులు. స్వతంత్రముగా తెలుఁగున మొదట నాటకములు వ్రాసినవారు వేంకటరాయశాస్త్రిగారు, గురుజాడ అప్పారావుగారు, ధర్మవరము రామకృష్ణమాచార్యులవారును. ఈ ముప్వురు వీరేశలింగము పంతులవారికడ నేర్చుకొన్నవారుగారు. వీరి నాటకములు 1897 ప్రాంత్యమునసే వెలువడినవి. వీరింగూర్చి చక్కగా వ్రాయకపోవుట కేమి కారణము. ఈ ముప్వురును ఒక్కొక పద్ధతికి మార్గదర్శకులుగదా. గ్రంథవిమర్శనములలోను వ్యాఖ్యావిధానములలోను వేంకటరాయశాస్త్రులవారిని మించినవారు కలరా? ఇట్లుండఁగా అన్నిటికిని మార్గదర్శకులని వీరేశలింగముగారిని అభిషేకించి కూర్చుండఁ బెట్టనేల? సర్వస్వకారులు గుర్తించుట మంచిది